# యేసు ప్రభుని

## చివరి ప్రార్థన ద్వారా మనం

### ఏమి నేర్చుకోగలం?



# యేసు ప్రభుని
# చివరి ప్రార్థన ద్వారా
# మనం ఏమి నేర్చుకోగలం?

**"What Can We Learn**
**From Jesus' Final Prayers?"**

**(Christian Questions - #1070 – April 22, 2019)**

**Copyright :**

*Christian Questions.com*

**Telugu Translated by :**

*Chittoor Area Bible Students,*
*( Andhra Pradesh )*

*యోహాను 17:1*

*"యేసు ఈ మాటలు చెప్పి ఆకాశమువైపు కన్నులెత్తి యిట్లనెను తండ్రీ, నా గడియ వచ్చియున్నది. నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమపరచుము."*

ఒకరు ఎలా ప్రార్ధిస్తారు? మరిముఖ్యంగా సంక్షోభాలలో ఉన్నప్పుడు దేని కొరకు ప్రార్ధిస్తారని మీకు తెలిస్తే వారి గురించి మీరు ఎంతో ఎక్కువగా నేర్చుకుంటారు. మనం గాయముతో ఉన్నప్పుడు సాదారణంగా చేయునప్పటికంటే ఎంతో అనుకూలంగా దేవుని సన్నిదికి అకాస్మాత్తుగా విశ్వాసభావంతో ప్రార్ధిస్తాం కదా? మనమీదే ద్యాసయుంచి మన సహాయం కొరకు అన్నింటిని ప్రక్కన పెట్టి చేస్తాము కదా.! యేసు మానవ జీవితంలో చివరి రాత్రి యందు తన జీవితం బాదాకరమైన చివరి అధ్యాయంగా వుంది అని తన తండ్రికి మూడు విభిన్న ప్రార్ధనలు ఆరోపించాడు. ఈ కథ ముగింపు పాపం మరియు మరణం పై స్పష్టమైన విజయాన్ని తెస్తుందని మనకందరికి తెలుసు.ఈ మూడు ప్రార్ధనలను పరిశీలించడం ద్వారా అట్టి విజయానికి చేరువగుటకు నడిపించు అతన్ని హృదయాన్ని ,ఆలోచనని,దైవీకమును మరియు బలమును మరింత స్పష్టంగా తెలుసుకుంటాం.

గత వారం చివరి విందు మరియు దాని చుట్టూ ఉన్న సంఘటనలు గురించి మేము మాట్లాడాము యేసు మరియు అతని శిష్యులు మేడ గది నుండి గెత్సెమనే తోటకి నడవడంతో ముగించాము అలా వీరు నడిచి వెళ్ళు సందర్బంలోనే యోహాను 14:15-16 లో గల పాఠాలతో వారిని యేసు ప్రోత్సాహించాడు. యోహాను 17వ అధ్యాయంలో గల అతన్ని మూడు చివరి ప్రార్ధనలో మొదటిదియు ప్రార్ధనలో మొదటిదియు మరియు అంతములో వివరణాత్మకమైన ప్రార్ధనతో వారి ప్రాయానమునకు తిరిగి మేము వస్తాం.

## యేసు ప్రభువుని చివరి మూడు ప్రార్థనలలో మొదటిది సిద్ధపడుటను గూర్చిన ప్రర్థనయైయున్నది.

యేసు తన శిష్యుల ముందరే ప్రార్థన చేస్తున్నారు.వారు దానిని వింటున్నారు మరియు మనము కూడా...

**యేసు స్తుతులతో ప్రార్థిస్తూ దేవుని యొక్క కాపుదలపై అపురూపమైన విశ్వాసంతో ప్రార్థిస్తున్నాడు :**

యోహాను 17:1-4 "యేసు ఈ మాటలు చెప్పి ఆకాశమువైపు కన్నులెత్తి యిట్లనెను తండ్రీ, నా గడియ వచ్చియున్నది. నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమ పరచుము."

ఈ మహిమ దర్శనం అతను హింసించబడటానికి మరియు చంపబడటానికి ముందు వస్తుంది.



యేసుకు పరలోక అమరత్వపు బహుమానం ఇవ్వడం తండ్రిని ఎలా మహిమ పరుస్తుంది.? ఎందుకంటే మానవజీవితం మరణం నుండి లేపడం మాత్రమే కాదు.గాని వారి స్వభావాన్ని దేవుని వలె దైవీకముగా మార్చుటలో తన అమితమైన శక్తిని ఇది కనుపరుస్తున్నది. ఇది ముందెన్నాడూ జరుగలేదు.దేవుడు దేవదూతలను మరియు యేసును పూర్వ మానవ ఉనికిలో అనగా ప.గ్రం. లో తేజోనక్షత్ర వేకువ చుక్కగా పిలువబడునట్టి

స్థితిలో సృష్టించాడు అయితే ముందెన్నడూ అమరత్వం (బాహ్య వనరులపై జీవ ఆధారపడనిది) ఇవ్వబడలేదు. అతన్ని మరణం మరియు విశ్వంలోనే నమ్మశక్యం కాని స్థితికి తాను పునఃరుత్థానం చెందడం దేవుని యొక్క మహిమను కనుపరుస్తున్నది.

*తరువాత యేసు తన స్వంత దేవుడిచ్చిన స్థానమును మరియు అధికారమును గుర్తించాడు:*

*యోహాను 17:2-4* "నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమ పరచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వశరీరులమీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము. చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమ పరచితిని."

యేసు దేవుని ప్రణాళికను మరియు ఉద్దేశ్యములను తన నమ్మకమైన గృహ నిర్వాహకత్వం గురించి లెక్క అప్పగించుతున్నాడు. "నీవు పంపిన యేసు క్రీస్తును" అని ఈ సమయమందు మాత్రమే యేసు తనను తాను యేసు క్రీస్తుగా అనగా దీన్ని అర్థం మెస్సయాగా పేర్కొన్నాడు. దేవుడు తనకు చేయుమని అప్పగించిన పనిని తాను సంపూర్తి చేశాడని గుర్తించాడు.

*యేసు దేవునికి మహిమను చెల్లించి మరియు అతన్ని చర్యలకు ఖాతా(లెక్కలు) అప్పగించిన తరువాత మాత్రమే దేవుని యెదుట తన మనవిని లేదా విజ్ఞాపనను ఉంచుతున్నాడు:*

*యోహాను 17:5* "తండ్రీ, లోకము పుట్టకమునుపు నీయొద్ద

*నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమ పరచుము."*

*యేసు తన గురించి తాను కోరుకునేది ఏమిటంటే ఒకప్పుడు పూర్వమున్నట్టుగా తన తండ్రితో తిరిగి కలిసి ఉండాలని. యేసుని మానవ స్థితికి పూర్వ ఉనికిని వివరించే గ్రంథాలు అనేకములున్నవి. ఇచ్చట కొన్ని మాత్రమే ఉన్నాయి.*

*కొలొస్సీ 1:13-16* *"ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది. ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.6 ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్న వియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింప బడెను, సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను."*

*సామెతలు 8:22-30* *"పూర్వకాలమందు తన సృష్ట్యారంభమున తన కార్య ములలో ప్రథమమైనదానిగా యెహోవా నన్ను కలుగజేసెను. అనాదికాలము మొదలుకొని మొదటినుండి భూమి ఉత్పత్తియైన కాలమునకు పూర్వము నేను నియమింపబడితిని. ప్రవాహజలములు లేనప్పుడు నీళ్లతో నిండిన ఊటలు లేనప్పుడు నేను పుట్టితిని. పర్వతములు స్థాపింపబడకమునుపు కొండలు పుట్టకమునుపు భూమిని దాని మైదానములను ఆయన చేయక మునుపు నేల మట్టిని రవంతయు సృష్టింపకమునుపు నేను పుట్టితిని. ఆయన ఆకాశవిశాలమును*

స్థిరపరచినప్పుడు మహాజలములమీద మండలమును నిర్ణయించినప్పుడు నేనక్కడ నుంటిని. ఆయన పైన ఆకాశమును స్థిరపరచినప్పుడు జలధారలను ఆయన బిగించినప్పుడు జలములు తమ సరిహద్దులు మీరకుండునట్లు ఆయన సముద్రమునకు పొలిమేరను ఏర్పరచినప్పుడు భూమియొక్క పునాదులను నిర్ణయించినప్పుడు నేను ఆయనయొద్ద ప్రధానశిల్పినై అనుదినము సంతోషించుచు నిత్యము ఆయన సన్నిధిని ఆనందించుచునుంటిని."

దేవుని మొదటి ప్రత్యక్ష సృష్టిగా యేసు(యోహాను సువార్త ప్రాకారం లోగోస్ అని పిలుస్తారు.) భూలోకానికి పంపబడకమునుపే దేవునితో సన్నిహిత సంబందాన్ని కలిగి యున్నాడు.తండ్రి వద్దనుండి అతను కలిన పరీక్ష ద్వారా వేరుపరచిన వాడిగా ఉండడంలో అతని దుఃఖమును మరియు బాధను మనం అర్థంచేసుకోవడానికి సహాయపడుతుంది.

తరువాత యేసు తన ప్రార్థనను భూమిపైకి తీసుకువచ్చి తన అనుచరులపై దృష్టి పెట్టడం ప్రారంబించాడు.

తన తండ్రికి తన హృదయాన్ని కుమ్మరించి ప్రార్థించుటలో తన శిష్యుల పట్ల అతనికున్న ప్రేమ మరియు రక్షణ ప్రవృతులు బహిర్గతం అవ్వడం ప్రారంభమయ్యాయి :

యోహాను 17:6-7&9 "లోకము నుండి నీవు నాకు అను గ్రహించిన మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరచితిని. వారు నీవారై యుండిరి, నీవు వారిని నాకను గ్రహించితివి; వారు నీ వాక్యము గైకొని యున్నారు. నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికిచ్చి యున్నాను; వారామాటలను అంగీకరించి, నేను నీయొద్దనుండి

బయలుదేరి వచ్చితినని నిజముగా ఎరిగి,నీవు నన్ను పంపితివని నమ్మిరి గనుక .. నేను వారికొరకు ప్రార్థన చేయుచున్నాను; లోకముకొరకు ప్రార్థన చేయుటలేదు, నీవు నాకు అనుగ్రహించి యున్నవారు నీవారైనందున వారికొరకే ప్రార్థన చేయుచున్నాను.''



యేసు తనను వెంబడించే వారి పట్ల వినయంతో తన గృహ నిర్వాహకత్వాన్ని లెక్కిస్తున్నాడు. ఎందుకనగా వారు కూడా దేవునిచే పిలువబడినవారు మరియు అతనికి చెందినవారు గనుక. చనిపోయేది ప్రభువైన యేసునే అయినప్పటికీ అతను తను హృదయ ఆలోచనలోనూ శిష్యులను గూర్చియే ఆలోచన కలిగి యున్నాడు.

ప్రార్థనలో ప్రభువును సమీపించచడం గురించి ఇచ్చట దొరుకు పాఠములు మనం గమనించుట మంచిదగును మనం ఒక

బావోద్వేగానికి పరిసస్థితిని ఎదుర్కొనునప్పుడు, మన బావోద్వేగాన్ని ప్రక్కన పెట్టి మనల్ని సరియైన హృదయ స్థితిలో ప్రయత్నించాలి. మనం ఎటువంటి కోపానైనా వదిలించుకోగలిగి మన హృదయాన్ని శాంతింపజేయునప్పుడు ఇది పూర్తి గౌరవపు "సురక్షిత స్థలం" కావచ్చు. మనం విశ్వ సృష్టికర్త ముందు వెళ్తున్న వారముగా యుంటాము.యేసు ఈ రకపు గౌరవపరమైన ప్రార్థనను సిద్ధపరచినవాడు.

**సిద్ధపరచు ప్రార్థన :**

ఏ ఒక సోదనకరమైన అనుభవానికి సిద్ధంగా వుండాలి అంటే యేసు ప్రభువు చేసిన విధంగా మనం ఎల్లప్పుడూ మొదట స్థుతి చెల్లించి మనం పొందుకున్న కృపకరమైన స్థితి పట్ల లెక్క చూపించి తరువాత ఆ కార్యములకనుగుణంగా విజ్ఞాపనలను ముందు వుంచాలి.

*యేసుని ప్రార్థనకు వైకరి మనల్ని నిలిపి ఆలోచింపజేస్తుంది అంటే మనం క్లిష్టతరమైన అనుభవములను మనం ఎదుర్కొనవలసినప్పుడు మనం అతని వలె ఒక స్పష్టమైన ఆలోచనతో ఉన్నామా ? అని ఆలోచింపజేస్తుంది.*

ఇచ్చట యేసుని ప్రార్థన దృక్పదం ఒక గొప్ప నమూనా / మాదిరికరం యేసు పట్టబడుటకు, కొట్టబడుటకు, నిందించబడుటకు, క్షణంగా పరీక్షించబడుటకు,విచారించుటకు,హేళన చేయబడుటకు, అవమానించబడుటకు మరియు సిలువ వేయబడుటకు వెళ్తున్నారు. అయినను ఇంకా అతన్ని హృదయం అతని గురి, అతని ఆలోచన అన్నియు తను ప్రేమించిన వారిపైనే స్థిరంగా నిలిపాడు.దేవుని చిత్తమును మాత్రమే వెతుకుతూ వచ్చువారికందరికీ మహా గొప్ప సంరక్షకుడైన

పరలోకపు తండ్రి చెంత శిష్యులను స్వచ్ఛతగా మరియు జాగ్రత్తగాఅప్పగించకుండా వారిని లెస్సగా విడిచిపెట్టలేదు. విడిచిపెట్టుటకు అతని వల్ల కాలేదు.

కొన్ని సమయంలో తన సహ మనుష్యుల కొరకు ఇలాంటి ప్రేమ కలిగినవారై వారి కొరకు తమ ప్రాణములను సహితం పనంగా పెట్టు ప్రజలు కూడా ఉండివున్నారు.

## ఉదా: విటోల్డ్ పిలేకి

*(Witold Pilecki – Unsung Hero of WWII')*

- *రెండవప్రపంచయుద్ధంలో నలుగురి నోట పాడని హీరో తెలియని చరిత్ర బిట్ మ్యాప్ ఆక్సిస్ లోనిది. ఇతను రెండవ ప్రపంచ యుద్ధం యొక్క అతిపెద్ద హీరోలలో ఒకడు. అతను పట్టుబడటానికి స్వచ్ఛంగా ముందుకు వచ్చిన వ్యక్తి. తరువాత అతను అష్విజ్ కు పంపబడ్డాడు మరియు అక్కడ నిర్బంద శిబిరంలో సమాచారాని సేకరిస్తూ మరియు ప్రతిఘటనను నిర్వహిస్తూ రెండు సంవత్సరాలు గడిపాడు.నాజా దురాగతాల మిత్ర రాజ్యాలకు మరియు యూదులను నిర్మూలించాలన్న జర్మన్ ప్రణాళికకు సమాచారం అందించేవాడు.ఇతను సైనిక దళపు ఒక కెప్టెన్.ఇతన్ని పేరే విటోల్డ్ పిలేకి.*

*ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వైకరి యేసును మనకు గుర్తుతెచ్చుచున్నది:*

*యెషయా 6:8* "అప్పుడునేను ఎవని పంపెదను ? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేనుచిత్తగించుము నేనున్నాను నన్ను పంపు మనగా"

యేసు తన సిద్ధ పరచు ప్రార్థనను కొనసాగిస్తుండగా అది ఇప్పుడు సంరక్షణకొరకైన ప్రార్థనగా పెరిగింది :

యోహాను 17:11 " నేనికను లోకములో ఉండను గాని వీరు లోకములో ఉన్నారు; నేను నీయొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధుడవైన తండ్రీ, మనము ఏకమై యున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము."


యేసు తన శిష్యుల ముందు ప్రార్థిస్తున్నాడు,కాగా ఈ మాటలు వారిని బలపరుస్తున్నాయి.తాను లేని ఈ ప్రపంచంలో ఇకపై వారు సంరక్షణ లేని స్థితిని నివసించవలసిన వారై యుండవల్సి వస్తుందని,వారి దుర్బలత్వపు స్థితిని బట్టి వారి సంరక్షణ కొరకు మరియు ఆశీర్వాదము కొరకు తండ్రియైన దేవుని చెంత యేసు తన ప్రార్థన కొనసాగిస్తూ వస్తాడు.

దేవుడును మరియు యేసును ఐక్యతలో ఒకే స్పూర్తిని లేక ఆత్మను కలిగియున్నారు.అనగా దీన్ని అర్థం ఏమనగా యేసు దేవుని చిత్తము క్రింద తనను సంపూర్ణముగా వుంచుకున్నాడు అనుటయే. కాగా ఈ ఏకత్వమునకు అనుగుణంగా తమ అనుచరుణలను ఐక్యత కావాలని వేడుకున్నాడు.ఐక్యతలో కూడా క్రమానుగత శ్రేణి ఉన్నది అనగా ఇందులో వేరువేరు చిత్తముగా ఉండదు.తండ్రి చిత్తమే వుంటుంది దాని క్రింద సృష్టంతటిలో యదార్థవంతులును వరుసగా యున్నారు.ఇదే ఐక్యతగును. ఇదియే దేవుని క్రింద ఐక్యతగా వుండుటగును.

సాదారణంగా మనమందరం కలిసియుండే ఐక్యత గురించి ఆలోచిస్తాము కలిసికట్టుగా మనం ఏమి చేయబోతున్నామో అని తెలుసుకునే ఐక్యతగా గుర్తించుటకు ఒక సమూహమును

*ఉపయోగిస్తాము అయితే యేసు క్రీస్తు యొక్క అధికారం వలన తప్పక దేవుని చిత్తము క్రింద యుండే ఒక ఐక్యత అగును.మన ఏకత్వం లేక ఐక్యత ఆ ఉన్నత మార్గదర్శకాలకుకట్టుబడి ఉంటుంది. కావున ఇది ఒక పై నుంచి క్రిందివైన(Top down unity) ఐక్యత అగును."*

## "పైనుంచి క్రిందకు" క్రైస్తవ ఐక్యత




*తాను వెళ్ళిన తరువాత తండ్రిలో కూడా కలిసిపోవుటకు తన ద్వారా వారు తండ్రిని తెలుసుకొనునట్లు యేసు తాను ప్రార్థించాడు.వారు కుమారుని ద్వారా తండ్రి ప్రతిబింబాన్ని చూడగలిగారు . కుమారుడు వెళ్ళిన తరువాత తండ్రిని నేరుగా తెలుసుకొనునట్లు ఇదివరకే ప్రతిబింబాన్ని చూసారు.*

*యేసు తన ప్రియమైన శిష్యులపై శ్రద్ధతో తాను తన గృహనిర్వాహక బాధ్యతను సంబందించిన లెక్కను పెర్కొంటున్నాడు:*

*యోహాను 17:12,14 " నేను వారియొద్ద ఉండగా నీవు నాకు అనుగ్రహించినవారిని నీ నామమందు కాపాడితిని; నేను వారిని భద్రపరచితిని గనుక లేఖనము నెరవేరునట్లు నాశన పుత్రుడు తప్ప వారిలో మరి ఎవడును నశింపలేదు... 14 వారికి నీ వాక్యమిచ్చి యున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును."*

దేవుని అనుసరించువారికి అవసరమైనవాటిని అనుగ్రహించుమని దాని కొరకైన కారణమును యేసు తండ్రి యెదుట వుంచుతాడు.ప్రవచన వాక్యం పలుకబడినట్లు నాశన పుత్రుడు మాత్రమే కోల్పోబడియున్నాడు.యేసును ఎరుగనినిన పేతురు సహితం కోల్పోబడలేదు.బహుశా ఇట్టి పేతురు యొక్క పెద్ద తప్పిదం తరువాత ఇది అతనికి ఒక ఓదార్పు గా కూడా వుండిఉండవచ్చు.

నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు : - భాగం #1068 నేను ఉన్నత క్రైస్తవ మనస్సును కలిగియున్నానా? 2తిమోతి 1:7 "ప్రకారం శక్తి గల ఆత్మ, ప్రేమ గల ఆత్మ మరియు మంచి ఉన్నత మనస్సు గల ఆత్మలకు గురించి చర్చించబడింది.ఇచ్చట మనకు ప్రపంచిక ఆత్మ గురించి ఒక సూచన వుంది.ప్రపంచంలో మనం పౌరులకంటే అధికంగా రాయబారుల్లాగా వుండాలి యేసు కోసం పోరాడుటకు పేతురు తన ఖడ్గాన్ని తీయగానే లోకాత్మ పైకి వస్తుంది లోకాత్మ అనునది మన శరీరాను సారమైన తర్కములను(Logic) మరియు కారణములను దేవుని యొక్క దృష్టి సంరక్షణ యందు వుంచుట అగును.లేక మనం భయపడవలసిన అవసరం లేనప్పుడు తప్పించుకొని పారిపోవుట అగును."

వారు దేవుని చేతులలో సురక్షితముగా యుంటారని యేసుకు తెలుసు కావున వారిని అలాగే విడిచిపెట్టలేదు:

యోహాను 17:15-18 "నీవు లోకములోనుండి వారిని తీసికొనిపొమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టునినుండి వారిని కాపాడు మని ప్రార్థించుచున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోకసంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని."

దేవుని చిత్తమును చేయుటకు యేసు తనను పరిశుద్ధముగా వుంచుకొనిన విధంగానే తనను అనుసరించువారు కూడా దేవుని వాక్యము ద్వారా పరిశుద్ధపరచబడాలని దాని తరువాత వేడుకొంటాడు.అతను ఎప్పుడూ ఎటువంటి గొప్పతనమును సంపదలను అధికారము కోసం ప్రార్థించలేదని గమనించగా చాలా ఆసక్తికరంగా వుంది,వారు పాపము నుండియు, ఈ లోక దుర్నీతి నుండియు సంరక్షించబడుటకు దానికొరకైన శక్తిని పొందుకొనులాగున వారు వుండాలన్నదే అతని ప్రార్థనయైయున్నది.

సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; ప్రతిష్ఠ పరచడం అనగా ఒక పరిశుద్ధమైన కార్యము /ఉద్దేశ్యము కొరకు వేరుగా వుంచుబడుట.మనం చేయు ప్రతిదానిలో దేవుని మహిమ పరచవలెను. అను ఒక పరిశుద్ధమైన కార్యము/ఉద్దేశ్యము కొరకే మనం వేరుపరచబడియున్నాం.అనే ఉద్దేశ్యంతో మనం మనయొక్క ప్రతిదిన కార్యములను అధిగమించునట్లు అయితే మనం వివిధ రకాల సవాళ్లను ఎదుర్కొన్నప్పుడు మనం వ్యత్యాసముగా చేయుటకుపలుకుటకు, ఆలోచించుటను చేస్తాం.మనలో లోకాత్మ ఉన్నంతమట్టుకు మనం లోకం ప్రకారంగానే నడుస్తాం. అది దేవుని మహిమ పరచదు.

ఇప్పుడు యేసు సువార్త యుగంలో తనను అనుసరించు ప్రతి క్రైస్తవున్ని చేర్చుతున్నాడు:

యోహాను 17:19,21 “ వారును సత్యమందు ప్రతిష్ఠచేయ బడునట్లు వారికొరకై నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను. మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు;

*వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండ వలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను."*

*దేవుని ద్వారా వారి పవిత్రీకరణ ఆధారంగా యేసును మరియు అతని తండ్రియు కలిగియున్న అద్భుతమైన ఏకత్వంలో తనను అనుసరించువారు పాల్గొనునట్లు వేడుకొంటున్నాడు.దేవుని చిత్తం యొక్క ఆధీనంలో వున్న మనం యేసు నాయక్వం క్రింద ఏకత్వం కలిగి యుండాలి. యేసు తన జీవితంలో గొప్ప శోదనను ప్రారంబానికి ముందు ప్రార్థించిన సమర్ధవంతమైన కలవరపడని చివరి ప్రార్థనలో తనను అనుసరించు మనం కూడా జత చేయబడి యున్నాం.*



*తను సిద్ధపడుటకు ఇది శ్రేష్టమైన తరుణంగా వున్నింది. మరియు ఆయన శిష్యుల ప్రాణాలతో పాటు మన ప్రాణాలను కూడా దేవుని చేతుల్లో పెట్టడానికి ఆ సమయాన్నిఉపయోగించడానికి సరిపోయిందిగా చూసాడు.*

*అతను శ్రమ నొందుతున్న వాడుగా నున్నప్పుడు మన గురించి ఆలోచించాడు :*

*యోహాను 17:22,24 "మనము ఏకమై యున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని.... తండ్రీ, నేనెక్కడ ఉందునో అక్కడ నీవు నాకు అనుగ్రహించిన వారును నాతోకూడ ఉండవలె ననియు, నీవు నాకు*

అనుగ్రహించిన నా మహిమను వారు చూడవలెననియు కోరుచున్నాను. జగత్తు పునాది వేయబడక మునుపే నీవు నన్ను ప్రేమించితివి."

యేసు తన ప్రార్థనను ప్రారంబించిన చోటే ముగించేలా చేసాడు అనగా తండ్రి గుణలక్షణాన్ని బట్టి ప్రణాళికను బట్టి అతనికి మహిమ చెల్లిస్తూ ముగించాడు.

**సిద్ధపడుటకు మరియు సంరక్షణ కొరకైన ప్రార్థన :**

*మనం సిద్ధపడి మన కొరకు మరియు ఇతరుల కొరకు సంరక్షణను కోరునప్పుడు రహస్యమైన అపాయములను గురించి జాగ్రత్త కలిగిన వారమై యుండి దేవుని యొక్క పరిశుద్ధమైన వాక్యమును కలిగినవారమై ఎల్లప్పుడు మన యొక్క పరమతండ్రిని మహిమపరచుచుందుము.*

*ఇది నిజంగా లోతైన,అనుసందానించబడిన మరియు నిస్వార్థమైన ప్రార్థన! యేసుని ఈ ప్రార్థనకు మరియు తదుపరి ప్రార్థనకు మధ్య ఏమి మారింది ?*

యోహాను 17వ అధ్యాయంలో పొందుపరచబడియున్న ప్రార్థన ఏమనగా యేసుని మానవ జీవితంలో చివరి ప్రశాంతమైన క్షణాలుగా వున్నింది. ఎందుకనగా అటుతరువాత అతను మన రక్షణకొరకైన మార్గానికి కనికరం లేకుండా బాదపడవలసి యుంటుంది.బహుశా కొండలలో నుండి క్రిందకు దుమకడానికి సిద్ధంగా ఉన్న సెలయేటి నీటి వలె ఈ ప్రార్థన కృప సహవాసము మరియు మంచితనము యొక్క చివరి లోతైన స్వాస వలె ఉన్నది.

విటోల్డ్ పిలేకి ఖైదీ 4859.రెండవ ప్రపంచ యుద్దం(WWII')లో నలుగురి నోట పాడని హీరో తెలియని చరిత్ర గలవాడు.బిట్ మ్యాప్ ఆక్సిస్ నుండి క్రింది విదంగా...



- 1940 ల నాటిలో ఆష్విట్జ్ అనునది ఒక సైనిక ఖైదీలకు ఒక క్యాంపుగా లేదా పెద్ద జైలుగా భావించబడింది. మరియు జెర్మనీలు అచ్చట ఏమి చేయుటకు ప్రణాళిక వేసియున్నారని ఒకరునూ ఎరుగక యుండిరి. ఆ నిర్బంద శిబిరానికి ప్రవేశించి, గూఢాచారాన్ని సేకరించి ప్రతిఘటనను నిర్వహించాలని పిలేకి ప్రణాళిక చేశాడు.లోపలికి వెళ్ళగానే అతనికి ఖైదీ సంఖ్య 4859గా కేటాయించబడింది. మరియు వెంటనే దాదాపు 500 మంది ఖదీలతో మార్చి 1942 నాటికి నిరోధక పరివారము నిర్వహించుటకు ప్రారంబించాడు. పిలేకి చేతిలో నివేదికలు వ్రాయడానికి ప్రారంబించారు. వాటిని లండన్ లోని పోలిస్ ప్రభుత్వానికి దొంగచాటున అక్రమంగా రవాణా చేశారు.

ఎటువంటి దురదృష్టంలో నైనా పరిణామాలను అధిగమించుటకు జరిగిన దానిని అంగీకరించడమే మొదటి మెట్టు

— విలియం జేమ్స్.

మన జీవితంలో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నప్పుడు, మనందరికీ ఇష్టమైన ప్రదేశాలు లేక అనుకూలమైన పరిస్థితులను మనం శాంతిని మరియు ధైర్యమును పొందుకోవడానికి కనుగొనడంలో సహాయపడుతుంది.యేసుకు గెత్సె మనే ఉధ్యానవనం కూడా అటువంటి ప్రదేశమే.ఎందుకంటే తన పరమ తండ్రితో లోతుగా సంభాషించుటకు

హేతువుగా పురాతన అంధంతో మరియు అవరోధం లేకుండా పట్టణానికి బయట నెలకొన్న ఒక ప్రదేశంగా అతనికి అగపడింది.

యోహాను 18:1,2 "యేసు ఈ మాటలు చెప్పి తన శిష్యులతో కూడ కెద్రోను వాగు దాటి పోయెను. అక్కడ ఒక తోట యుండెను, దానిలోనికి ఆయన తన శిష్యులతోకూడ వెళ్లెను. యేసు తన శిష్యులతో పలుమారు అక్కడికి వెళ్లు చుండువాడు గనుక, ఆయనను అప్పగించు యూదాకును ఆ స్థలము తెలిసియుండెను."

ఈ అందమైన తోట ఎల్లప్పుడూ యేసునకు సమాదానపరచునదిగా మరియు సహవాసం కలిగించు ప్రదేశంగా ఉన్నింది అయితే ఇప్పడు ప్రమాదం కలిగించునదిగానూ మరియు ద్రోహం చేయు ప్రదేశంగా మారింది.

యేసు ప్రభుని చివరి మూడు ప్రార్థనలో రెండవ ప్రార్థన అభ్యర్థించే ప్రార్థనగా వుంది.

తనకు ఆసన్నమౌతున్న అప్పగించేటటువంటి ద్రోహం మరియు ప్రపంచపు భారమే తను మద్దతు కోరడానికి మరియు పదే పదే ప్రార్థించుటకు ఒత్తిడి చేసింది.

### కానీ తన స్నేహితులు బలహీనులుగా ఉన్నారు:

మత్తాయి 26:36-38. "అంతట యేసు వారితో కూడ గెత్సేమనే అనబడిన చోటికి వచ్చినేను అక్కడికి వెళ్లి ప్రార్థనచేసి వచ్చు వరకు మీరిక్కడ కూర్చుండుడని శిష్యులతో చెప్పి పేతురును జెబెదయి యిద్దరు

కుమారులను వెంటబెట్టుకొని పోయి, దుఃఖపడుటకును చింతాక్రాంతుడగుటకును మొదలు పెట్టెను. అప్పుడు యేసు మరణమగునంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది; మీరు ఇక్కడ నిలిచి, నాతోకూడ మెలకువగా నుండుడని వారితో చెప్పి"

యేసు యొక్క ఆధ్యాత్మిక ప్రవృత్తులు/మనోభావాలు అతన్ని శరీరానుసారమైన బలం కొరకును అధికమించుటకు కావసిన ఆధ్యాత్మిక ధైర్యం కొరకు ప్రార్థించేలా చేసింది.

జెబెదయి ఇద్దరు కుమారులు యాకోబు మరియు యోహానులు. పేతురు, యాకోబు, మరియు యోహానులు ముగ్గురు మాత్రమే మార్కు 5:37 వ వాక్యమునందు యాయీరు కుమార్తెను లేపినప్పుడు(బ్రతికించినప్పుడు) మత్తయి 17:1వ వాక్యములో కొండపై రూపాంతరం చెందిన దర్శనం పొందినప్పుడుఈ ముగ్గురు మాత్రమే యేసుతో ఉన్నారు. ఈ ముగ్గురికి మాత్రమే ఎందుకింత ఎక్కువ ఘనత ఇవ్వబడినది. మనకు తెలియదు.పేతురు వారికందరికీ ప్రతినిదిగా ఉండాలి కానీ అతని ధైర్యం అతనిని ఇబ్బందులలోకి నెట్టినప్పుడు యేసు దానిని ఆత్మీయ ధైర్యంగా రూపుదిద్దాడు.యాకోబు మరియు యోహానులు నమ్మకమైన వారు.మరియు బహుశా భక్తిలోనూ మరియు శ్రద్ధ/సంరక్షణలోనూ అదనపు స్థాయిని కనుపరిచారు.వీరు యేసుని అంతర్గత వృత్తంలోని అంతర్గత వృత్తంగా ఉన్నారు.కొన్ని కారణాల వల్ల ఈ ముగ్గురిపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తుందని అతను భావించాడు.

మత్తాయి 26:39-42 "కొంత దూరము వెళ్లి, సాగిలపడి నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగి పోనిమ్ము, అయినను

నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను. ఆయన మరల శిష్యులయొద్దకు వచ్చి, వారు నిద్రించుట చూచిఒక గడియయైనను నాతోకూడ మేల్కొనియుండలేరా? మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి; ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీన మని పేతురుతో చెప్పి మరల రెండవమారు వెళ్లినా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని యిది నాయొద్దనుండి తొలగి పోవుట సాధ్యముకానియెడల, నీ చిత్తమే సిద్ధించు గాక అని ప్రార్థించి''



ఈ ప్రార్థన క్రమంగా ముందుకు కొనసాగడం చూస్తుంటే చాలా ఆసక్తికరంగా ఉంది. ప్రార్థనలో ఈ అనుభవాల గిన్నె/పాత్ర తన యొద్ద నుండి తొలగి పోనిమ్ము అని మొదట వేడుకున్నాడు. అనగా ''సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి  తొలగిపోనిమ్ము'' అని వేడుతున్నాడు. అతను అంగీకారాన్ని చూపిస్తున్నా గానీ ఇంకనూ తనకున్న భయాన్ని ముందుచున్నాడు. ఆ సమయములో తనకు భూమిలో మిక్కిలి సమర్పణ

కలిగి అంకితభావం గల నమ్మకమైన వారుగాయున్న ముగ్గురు శిష్యులు ఎంత బలహీనంగా ఉన్నారో అతను చూచాడు.అతను తదుపరి దశను తీసుకునే వారికి వారివలె యున్న ఇతరులకి నిజంగా తనవల్ల ఎప్పటికీ సహాయపడనేరదు అను దానిని అతను తెలుసుకున్నాడు. మిక్కిలి చిన్న కార్యములో వారు విఫలమవడం చూచినవెంటనే అతన్ని అలోచన వేరొక అభిప్రాయం ఏర్పడినదివలె యున్నది.ఇది "నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని యిది నాయొద్దనుండి తొలగి పోవుట సాధ్యముకానియెడల, నీ చిత్తమే సిద్ధించు గాక" అని పలుకునట్లు చేసింది. అతను అంగీకరించే దృక్పదంనకు మించి దానిని హత్తుకునే హృదయ స్థితికి చేరుకున్నాడు. మరియు అతన్ని వైఖరి త్వరగా పూర్తి నమ్మకంతో రంగంలోకి దిగినవాడయ్యాడు.

CQ Team Comment

*కరీనా వారి అభిప్రాయం: శిష్యులు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువ కలిగి ప్రార్థించమని యేసు వారితో చెప్పినది గమనించదగినదని నేను భావిస్తున్నాను. వారైతే దానికి మారుగా నిద్రపోయారు.యేసు అయితే శోదన సమయంలో మెలకువ కలిగి ప్రార్థించాడు.మరణాన్ని బట్టియే గాక అవమానమును మరియు దైవదూషణలతో అవసరతలో అతనికి బిడియం (లేక) భయం అతనికి కలిగియుండవచ్చునని నేను అనుకొనుచున్నాను తండ్రి యొక్క సహాయంకోరి దేవుని వద్ద తన సొంత చిత్తం కాదు దేవుని చిత్త ప్రకారమే జరుగవలెను అని తాను ప్రార్థించి వేడుకొనినందున అతనికి అతీతంగా అవసరమున్న సమయంలోఅతనికి ఆ సహాయమును మరియు కృపయు దొరికింది శరీరం బలహీనంగా వున్నందువలన తనకు కలిగిన దానికన్నా దేవుని యొక్క చిత్తమే నమ్మదగినదని అతను గ్రహించియున్నాడు ఒక వేళ పేతురు మెళకువ కలిగి ప్రార్థించియుంటే యేసుని ఎరుగనను సోదనలో నుండి పతనం*

*కాకుండా వుండి యుండవచ్చు. మత్తాయి 26:41 వ వాక్యంలో తాను మాట్లాడినట్లు మెళకువ కలిగి ప్రార్ధించుట తమ లాంటి అపోస్తలులకు ఎంతగా అవస్యమనుటను యేసు అర్ధం చేసుకున్నారు.అతను దేవునినే నమ్మియున్నాడు.మరియు విజయం పొందుకొనుటకు తరచుగా సంబదమును విడువకుండా కొనసాగించాలని ఎరిగియున్నాడు.*

*ఇచ్చటనే మెలకువ కలిగి ప్రార్ధించండి అనిబుద్ధి చెప్పడం మనకు దొరుకుతుంది దీని కన్నా కొనసాగింపును మనం విరమించకుండా కొనసాగించుకొన్నట్లు అయితే మనల్ని ఆవరించి యున్న లోకాత్మలో మనం పడిపోము.*

*యేసు తోటలో మూడు మార్లు ప్రార్ధించెను. అపో.పౌలును తన శరీరము నందు గల ఒక ముళ్ళును (అధికంగా తన దృష్టి మాద్యంను బట్టి) ప్రభువైన యేసు చెంత ముమ్మారు తీసుకెళ్ళాడు.*

*అతనికి దొరికిన జవాబు ఈ విధంగా వుంది:*

*2 కొరింథీ 12:9 "అందుకు నా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను."*

*దేవుని చిత్తం వుంటే మాత్రం ఆ పాత్ర తన నుంచి తొలగించమని యేసు వేడుకున్న ప్రకారంగానే ఇదియు ఉన్నది.ఈ అనుభవాల గుండా ప్రాయాణించడంలో మహిమ ఉంటున్నది యేసు నేర్చుకున్నాడు. అపోస్తలుడైన పౌలు గెత్సెమనే అనుభవంలో ఒక భాగంగా యుండలేదు అయినను అదే మార్గంలో బోధించబడియున్నాడు.*

*యేసు ప్రార్ధించిన ప్రతిసారి అతని గమనిక పెరుగుతూనే*

వచ్చింది.ఎందుకనగా అతను చేయుటకు పంపబడియున్న పని అయినది తన జీవమునకే పూర్తిగా ప్రతికూల ఘటాలలో కూడా దేవుని యొక్క మార్గానికి వినయముతో లోబడుటను కోరునదిగా వుంది. "నీ చిత్తమే సిద్ధించుగాక" అనుటయే ఈ పోరాటంలో చివరి ముగింపుగా వుంది.

మత్తాయి 26:43-46 "తిరిగి వచ్చి, వారు మరల నిద్రిం చుట చూచెను; ఏలయనగా వారి కన్నులు భారముగా ఉండెను. ఆయన వారిని మరల విడిచి వెళ్లి, ఆ మాటలే చెప్పుచు మూడవ మారు ప్రార్థనచేసెను. అప్పుడాయన తన శిష్యుల యొద్దకు వచ్చి ఇక నిద్రపోయి అలసట తీర్చు కొనుడి; ఇదిగో ఆ గడియవచ్చియున్నది; మనుష్యకుమారుడు పాపులచేతికి అప్పగింపబడుచున్నాడు; లెండి వెళ్లుదము; ఇదిగో నన్ను అప్పగించువాడు సమీపించి యున్నాడని వారితో చెప్పెను."

ఈ ప్రార్థన ముగించిన వెంటనే అప్పగించబడుట జరుగుతుంది. కొంత సమయం కూడా విరామం లేదు.






*సాదారణంగా ప.గ్రం. లో వచ్చు గిన్నె అనునది ఒక అనుభవాన్ని సూచించునదిగా వుంది. ప.గ్రం. లో పలురకాల పాత్రలు పేర్కొనబడియున్నది. ఆశీర్వచనపు పాత్ర (1కొరింథీ 10:16), కోపాగ్ని గల పాత్ర (ప్రకటన 14:10), రక్షణ పాత్ర (కీర్తన 116:13), తీక్షణమైన ఉగ్రతయను పాత్ర, అయితే ఇచ్చట పేర్కొనబడిన పాత్ర దేనిని సూచించున్నది మరియు దీనిని మనం ఎలా తెలుసుకోగలం ?*

*పలురకాల భావాలు ఉన్నప్పటికీ ఈ పాత్ర అనునది దేవునికి విరోధియైన వాడును తన తండ్రిని దూషించువాడును అనుటను ముద్రించబడియున్నదని మేము నమ్ముచున్నాము అయితే అతన్ని జీవితం మొత్తం దీనికి విడ్డూరంగానే దేవుని మహిమ పరచునదిగానే వున్నింది.*

### *యేసు పాతనిబంధన గ్రంథపు వాక్యములను బాగుగా ఎరిగియుండెను:*

*యెషయా 53:3-4 "అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతిమి. నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి."*

*(మూలం —ఆల్బర్ట్ ప్రాన్స్ రచించిన ప.గ్రం. వ్యాఖ్యానం) దీన్ని సాదారణమైన భావం ఏమనగా అతను తన పాపముల కొరకే దేవుని వలన అధికమైన మరియు కఠినమైన శిక్షకు లోనుకాబడ్డాడని లేదా దైవీక శాపానికి గురి అయినాడని మిగుల లెస్సైన మరియు నిర్లక్షపరచబడిన స్థితిలో ఇంతగా అధికమైన శ్రమలను అనుభవించు ఒకడు నిశ్చయముగ దేవుని వలన నీతి పరమైన వ్యసనములకు అప్పగించబడియుండవలెను అనియు ఇంకా అతను తన సొంత పాపముల కొరకైన సరియైన తీర్మానాన్ని పలితాన్ని మాత్రమే అనుభవించుచుండెనని (మొత్తబడిన లేక నలుగగొట్టబడెను అను అర్థం ఇచ్చుచున్నది.) వారు ఊహించారు.*

*వేరొక వాక్యంలో చెప్పాలంటే అతను దేవుని వలన శపించబడియున్నాడని అతను దేవునికి విరోధముగా నిలిచినందువలన దేవునిచే శిక్షింపబడ్డాడనియు నిందారోపణ చేయబడ్డాడు.ఇది అతనికి మిగుల కఠినముగా యున్న అనుభవాలలో ఒక భాగమని మేము తలంచుచున్నాము.*

*మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు. (ద్వితి 21:23 "వ్రేలాడదీయ బడినవాడు దేవునికి శాపగ్రస్తుడు..." మరియు గలతీ 3:14 "ఇందునుగూర్చి మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు ..." వాక్యమును చూడగలరు.) ఈ అవమానమును అనగా బహిరంగ అవమానము కించపరచునట్టి అవమానము, బహుగా చికాకు పుట్టించే అవమానములు. దీని ద్వారా ప్రయాణం అతనికి కఠినంగా ఉన్నంది ఎందుకనగా దేవుడే అతనికి అన్నియునై యున్నాడు.అతను సృష్టించబడ్డ దినం మొదలుకొని అనేక యుగాయుగముగా అతడు చేసిన అన్ని కార్యములు కూడా దేవునికి మహిమ కలిగించుటకే చేస్తూ వస్తున్నాడు. అయితే అతను ఆ ఉద్దేశ్యాన్ని "నేను గ్రహించు అన్నింటిలో మీ చిత్తం మాత్రమే సిద్ధించుగాక" అని విడిచిపెట్టాడు.*

**విజ్ఞాపన ప్రార్థన:**

*భయంకరమైన అనుభవాలను ఎదుర్కొంటున్నప్పుడు యేసు చేసిన విధంగానే మనము కూడా చేయవలెను.దేవుని యొక్క సన్నిదిలో మన హృదయమును కుమ్మరించి బలంగా వేడుకొందుము.మరియు చివరిలో దేవుడు మనకు ఏమి చేయతలంచాడో దానిని మనస్పూర్తిగా అంగీకరించి హత్తుకుందాం.*

## *ఇలాంటి విజ్ఞాపన ప్రార్థణ తరువాత దేవుడు అనుమతించు అన్నింటిని అంగీకరించుటకు యేసు పూర్తిగా సిద్దపడియున్నాడు.అని మనం ఎలా గ్రహించడం ?*

*క్రమ క్రముగా భహిర్గతమౌతూ వస్తున్న చిత్రహింసలు సిలువలో కొట్టబడడం మరియు నిందలు అనువాటిని సహించుకొనుటకు యేసు ఎంతగా పూర్తి స్థాయిలోసిద్దముగా యున్నాడు అను దానిని ప.గ్రం.వాక్యములు తేటగా మనకు కనబరచుచున్నది.అతన్ని చివరి మూడు ప్రార్థనలను మనము పరిశీలించినప్పడు అతను ప్రార్థించని ప్రార్థనపైన ఇప్పడు ధ్యానముంచుటకు ఆశిస్తున్నాము.ఈ ప్రార్థన అతన్ని గుణలక్షణమును మరియు తీర్మాణం వలెనే ప్రాముఖ్యమైనదిగా యున్నది.*

*అన్ నౌన్ హిస్టరీ,బిట్ మ్యాప్ ఆక్సిస్ అను యూ ట్యూబ్ చానల్ లో వెలువడిన విటోల్డ్ పిలెక్కికె (రెండవ ప్రపంచయుద్ధం WWII' లో పాటై పాడని వీరుడు/మెచ్చుకోదగినవాడు ) గురించి పొందుపరచిన దానిలో నుండి తీసుకొనిన సమాచారము క్రింది విధంగా వుంది.*

- *1944 వ సం//న వార్సా తిరిగుబాటులో పోరాడినాడు.అందులో అపజయం తరువాత అతను జర్మన్ లకు లొంగిపోయాడు*

తరువాత అతను జెర్మనీలోని యుర్నో అనే స్థలానికి తీసుకొనిపోబడ్డాడు.అచ్చట అతను ఏప్రిల్ 1945 వ సం// న అమెరికా సైనిక దళం POW శిబిరం కూటముల నుండి విడిపించబడ్డాడు. రెండవ పోలీష్ కార్ప్స్ దళపు అధిపతియైన జెనరల్ అండ్రెస్ అనే వారు అప్పట్లో సోవియట్ ఆధీనంలో వున్న పోలెండ్ నకు వెనుదిరగాలని దేశం నుంచి బహిస్కరించబడియున్న పోలెండ్ ప్రభుత్వమునకు గూఢాచారాన్ని సేకరించాలని ఫిలెక్స్ నకు ఆజ్ఞాపించియున్నారు. మే 5,1947 కమ్యూనిష్టుల వలన పిలేకి బందించబడ్డాడు. అతడు చిత్ర హింసలకు లోనైయున్నాడు.అతన్ని ప్రక్కటెముకలును మరియు ముక్కు విరచబడి వ్రేళ్ళలోని గోర్లును పీకివేయబడ్డాయి.దేశానికి విరుద్ధమైన కార్యాలలో పాలుపొందాడని నేరం మోపబడి ఇతరులతో విచారణకు లోనైయ్యాడు.అతను ఒక పప్పెట్ న్యాయ వ్యవస్థ వలన మరణ శిక్ష విదించబడి మే 1948న చంపబడ్డాడు.

కమ్యూనిస్ట్ పోలాండు వలన చంపబడడానికే అతను ఆష్విట్జ్ నుంచి తప్పించుకొన్నాడు..

నేను నా జీవితమును జీవింప ప్రయత్నిస్తాను అందువలన నా మరణసమయంలో నేను భయము కంటే సంతోషాన్ని కలిగియుండుటకు ఆశిస్తున్నాను. -పిలేకి . ఇది అతన్ని మరణ శిక్ష ప్రకటించబడిన తరువాత పలికినది.


మరణసమయంలో భయం వలన కాక సంతోషాన్ని కలిగియున్న యేసును మనకు జ్ఞాపకం చేస్తున్నది.

బందించే ఆయుదాలతోను దివిటీలతోనూ ఆయుదాలతోనూ ఒక గుంపు ఆ స్థలమునకు వచ్చింది ఈ గుంపు ఆయుదాలు లేని ఒక

మనుష్యుని ద్వారా అనగా ఆయుదాలు అలవాటు లేని మనుష్యుని ద్వారా నడిపించబడి అచ్చటకు వచ్చింది.

మత్తాయి 26:49-50 "వెంటనే యేసు నొద్దకు వచ్చిబోధకుడా, నీకు శుభమని చెప్పి ఆయనను ముద్దు పెట్టుకొనెను. 50 యేసుచెలికాడా, నీవు చేయవచ్చి నది చేయుమని అతనితో చెప్పగా వారు దగ్గరకు వచ్చి ఆయనమీదపడి ఆయనను పట్టుకొనిరి."

లూకా 22:48 "ఆయన ఇంకను మాటలాడుచుండగా, ఇదిగో జనులు గుంపుగా వచ్చిరి. పండ్రెండుమందిలో యూదా అన బడినవాడు వారికంటె ముందుగా నడిచి, యేసును ముద్దు పెట్టుకొనుటకు ఆయనయొద్దకు రాగా"



యేసు అలాంటి ఒక కార్యాన్ని చూసి బెదిరి వెనుకంజ వేయలేదు. అతను ఎదిరించకుండా సహకరించాడు. యేసు దాన్ని తరువాత తాను ఎవరికోసం అయితే అధిక సమయం ప్రార్థించాడో, బోధించాడో వారిపై దృష్టియుంచాడు.

యోహాను 18:3-5 &8 "కావున యూదా సైనికులను, ప్రధాన యాజకులు పరిసయ్యులు పంపిన బంట్రొతులను వెంటబెట్టుకొని, దివిటీలతోను దీపములతోను ఆయుధముల తోను అక్కడికివచ్చెను. యేసు తనకు సంభవింపబోవునవన్నియు ఎరిగినవాడై వారియొద్దకు

వెళ్లి మీరెవని వెదకుచున్నారని వారిని అడిగెను. వారు నజరేయుడైన యేసునని ఆయనకు ఉత్తరమియ్యగా యేసుఆయనను నేనే అని వారితో చెప్పెను; ఆయనను అప్పగించిన యూదాయు వారియొద్ద నిలుచుండెను. 8.యేసు వారితో నేనే ఆయనని మీతో చెప్పితిని గనుక మీరు నన్ను వెదకుచున్నయెడల వీరిని పోనియ్యుడని చెప్పెను."

ద్రోహం అనునది ఈ విధముగా అగుపడుచున్నది:

బందించే ఆయుదాలలో, దివిటీలలోనూ, ఆయుదాలతోనూ ప్రాదాన యాజకుడులచే పరిసయ్యులచే ఒక గుంపు పంపబడింది.అది కూడా ఒక ఖడ్గమునైనా యీటెనైనా ఉపయోగించకుండా తన జీవితాంతం స్పష్టపరచటకు, భోదించుటకును అందరిని పురికొల్పే విధంగా వున్న ఒక మనుష్యుని పట్టుకొనుటకు పంపబడియుండెను.

అన్నింటికంటే పైగా తాను యేసుతో వుంటాను అని అతనితో చెప్పిన పేతురు వెంటనే కార్యచరణలో దిగాడు.



యోహాను 18:10-11

"సీమోను పేతురునొద్ద
కత్తియుండినందున అతడు దానిని
దూసి, ప్రధానయాజకుని దాసుని
కొట్టి అతని కుడిచెవి తెగ నరికెను.
ఆ దాసునిపేరు మల్కు.
యేసు కత్తి ఒరలో ఉంచుము;
తండ్రి నాకు అనుగ్రహించిన
గిన్నెలోనిది నేను త్రాగకుందునా
అని పేతురుతో అనెను."

1. యేసుని సమాధానం మూడు రెట్లు యున్నింది.మొదటగా అతను హింసను ఆపివేసి దేవుని యొక్క పర్యవేక్షణపై అతన్ని విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాడు.

2. రెండవదిగా అతను తన తండ్రి వలన ఎంత సుళభంగా, సురక్షితంగా కాపాడబడియుండవచ్చు అనుటను బయలుపరచుచున్నాడు. అతడు ఆరోపించని ప్రార్ధన ఇదియే.., మన భయము కంటే లోబడుటయే గొప్పదని యేసు మనకు కనపరచుచున్నాడు.

## "ఎప్పుడూ ఆరోపించని ప్రార్ధన"

మత్తాయి 26:53 "ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేననియు, వేడుకొనినయెడల ఆయన పండ్రెండు సేనా వ్యూహములకంటె ఎక్కువ మంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొనుచున్నావా?"

అనగా 72000 డెబ్బది రెండువేలకు పైగా దేవ దూతలు 72000 అనునది ఎంత అని చూద్దాం.! The New England Patriots and the Los Angeles Rams ల మధ్య 2019న సూపర్ బౌల్ అనే ఆట అనునది మిన్నెసోటా నందు మిన్నియా పొలిస్ లో గల U.S. బ్యాంక్ స్టేడియం నందు జరిగింది.ఆ మైదానంలో 66,000 కొంచెం పైగా మాత్రమే



యుండదగును. ఇది యొక N F L స్టేడియం యొక్క సఘుటు కొలతయగును కొంచెం తక్కువగానూ కొంచెం ఎక్కువగానూ పట్టును. చిన్న రంగ స్థలం చుట్టూనున్న ప్రజల మధ్య ఆ కాళ్ళ బంతి ఆట ఏ విధంగా యుండవచ్చునో కాస్త ఊహించిచూడండి. ఆ విధంగానే ప్రస్తుతం యేసు మరియు పేతురుతో కూడా ఆ దృష్యమును ఊహించి చూడండి. ఏమి జరుగుతున్నది అని చూచుటకు ఆత్మీయ వెలుగును వెలిగించి ఏమి జరుగుతున్నదని చూస్తే 72000లుకు పైగానున్న దేవదూతలు తమ స్నేహితుడైన యేసును ఆవరించి అతన్ని కాపాడుటకు పరమ తండ్రి యొక్క 'చేయండి' అనే అనుమతి కొరకు వేచియుంటారని ఊహించగలము.వారు అత్యంత ఉన్నత స్థాయి హెచ్చరికతో మెళకువగా దృష్టి యుంచి వేచియుండియుండవచ్చు అచ్చట నెలకొన్న కలవరం నమ్మశక్యం కానిదిగా యుండియుండవచ్చు. ఒక దూత చాలు వీరందరిని హతమార్చతగును.వీరిలో ఒకరు కాదు, పది మంది కాదు,పది వేలు కాదు, 72000పైగా అధికమైనవారు హతమార్చతగిన శక్తులను కలిగిన వారైయున్నారనునది నమ్మశక్యం కానిదగును.

ఇది యేసుని మహా గొప్ప నిర్బంతను గొప్ప కార్యము కొరకు భావోద్వేగాలను అదుపుచేయు తలాంతును చూపినది. ఇది మనం కోపముగాయున్నప్పుడు, ఆశించినప్పుడు ఆలోచించదగిన కార్యమగును. మనం మోసపోయినప్పుడు లేక మన వద్ద అపద్దం చెప్పినప్పుడు లేక మనం అమర్యాదపాలైనప్పుడు మనకు పగతీర్చుకోవలెను అని అనిపిస్తుంది. యేసు వద్ద దీనికి మారుగా ఉన్నత ఆలోచనా శక్తియు,బుద్ధియు శక్తియు వున్నింది. అయినప్పటికీ ఆయన ఎన్నటికీ పగతీర్చుకొనలేదు. అతను ఎల్లప్పుడు ఓపికను అనుసరించినాడు.

దీనిని అతను ప్రార్థనలో వేడుకొనియుండవచ్చు అయితే ఆ విధంగా అతను చేయలేదు కొన్ని సందర్బంలో దేవుని యొక్క చిత్తం

కాకుండా విడుదలకై అవకాశం మనకు దొరకవచ్చు అయినను అధికముగా మన యొక్క గొప్ప మేళుల కొరకు ఒక శోధనతో కూడా నడిచి వెళ్ళవలెను అనునదియే ప్రభువు యొక్క కోరికగా వుండదగును.



యేసు వలన కూడా దూతలకు నేరుగా ఆజ్ఞాపించ కాలేదు అనుటను గమనించండి. దానిని చేయులాగున దేవుని యొద్ద ప్రార్థన చేయవలసి యుండెను కొంత మంది ప్రజలు దూతల చెంత ప్రార్థించుటను గూర్చి లేక తమ పక్షముగా దూతలు కార్యములను చేయుటను మనం వినినప్పుడు పై చెప్పినదానిని కొంత ఆలోచించి చూద్దాం.

ఇది మనం గ్రహించలేని ఆత్మీయ మండలమును గూర్చిన ఒక చిన్న విషయమగును అయితే దీనిని గూర్చి వేడి ఒకసారి కూడా ప్రార్థన ఆరోపించలేదు.మన వలన చూడకుండునట్లు మహా గొప్ప శక్తులున్నవి. దేవుడికి అవసరమనిపిస్తే ఆ శక్తులు పోరాడుటకు సిద్ధముగా వున్నారుఅనుటను అతను తన అనుచరులకు తెలియపరిచాడు.

3. మూడవదిగా, యేసు తనకు విరోధంగా వచ్చినవారిని స్వస్థపరిచాడు. ఎందుకంటే ఆ మల్కూస్ అనువాడును మరియొక్కరి వలె పాపం గల వ్యక్తిగా యున్నాడు.అతని కోసరము కూడా కదా ఇతను మరణించనున్నాడు.

లూకా 22:51-53 "అంతలో వారిలో ఒకడు ప్రధానయాజకుని దాసుని కొట్టి, వాని కుడి చెవి తెగనరికెను. 52 అయితే యేసుఈ

మట్టుకు తాళుడని చెప్పి, వాని చెవి ముట్టి బాగుచేసెను. 53 యేసు తన్ను పట్టుకొనవచ్చిన ప్రధానయాజకులతోను దేవాలయపు అధిపతులతోను పెద్దలతోనుమీరు బందిపోటు దొంగ మీదికి వచ్చినట్టు కత్తులతోను గుదియలతోను బయలుదేరి వచ్చితిరా ?"

దేవుని ప్రణాళికే క్రమక్రమముగా బహిర్గతమై వస్తుందనుటను అది జరుగకుండా వారికి ఆపడానికి ఎటువంటి శక్తియు/అధికారమును లేదని యేసు దృఢపరిచాడు.

అంధకారపు అధికారము: ఇస్కరియోతు యూదా మేడ గది నుండి బయలుదేరినప్పుడుచీకటి ఎలా వుందో ఇది మనకు గుర్తుచేస్తుంది. అంధకారంలో సాతాను బలంగా విజయమునకై ప్రయత్నిస్తున్నాడు.

మత్తాయి 26:56 "అయితే ప్రవక్తల లేఖనములు నెరవేరు నట్లు ఇదంతయు జరిగెనని చెప్పెను. అప్పుడు శిష్యు లందరు ఆయనను విడిచి పారిపోయిరి."

అప్పుడు శిష్యులందరూ అతనిని విడిచి పారిపోయిరి.

యేసు వెనువెంటనే దొరికేటటువంటి అధికమైన విడుదల కొరకు వేడుకుంటేదేవుని చిత్తము కఠినమైన మార్గములో పడుతుందనియు అయితే ఈ మార్గము కృప శక్తి / బలము జయించుట మరియు విమోచన అను వాటికే దారితీస్తుందని అతను మనకు భోదించుతున్నాడు.

ఇంతవరకు సిద్ధపడుట మరియు విజ్ఞాపన ప్రార్థన మరియు

## దేవుని సంరక్షణ పై పలుక జాలని విశ్వాసమును చూసాం యేసుని చివరి ప్రార్థన గూర్చి మనం ఎక్కడ చూడగలం ?

సందేహం లేదు యేసు శోధనకు రాత్రి అంతయు ప్రార్థన చేసి యుండి ఉంటాడు. అయితే ఇది ఏదియు మన చదువుటకు రాయబడలేదు. యేసుని చివరి ప్రార్థన అనునది అతని ప్రార్థనకు ఆరంభ మరియు ముగింపు మాటలలో ఉచ్చరణ చేయబడింది.అతను ఆరు గంటల కొలది సిలువలో వ్రేలాడినది అతని శ్రమ మరియు అవమానం యొక్క ముగింపునున్నది చివరిలో వచ్చినది 22వ కీర్తనలో అతని చివరి మాటలుగా ఉన్నది.

ఇది skit guys అనే పథ్య భాగంలో Last words of christ (LWC) 'James the lesser' అను అంశంపై చిన్న యాకోబును గూర్చిన పొందిక నుంచి తీసుకొనబడినది.

- నా పేరు యాకోబు నేను కూడా శిష్యులలో ఒక్కడిని అయితే మీరు అనుకున్నవాడను కాను నేను వేరొక యాకోబుని అనగా చిన్న యాకోబును. మా ఇద్దరినీ వేరుపరచుటకు ఇలాగే పిలుస్తారు ఎన్నో సంవత్సరాలుగా నేను కూడా అలాగే పిలుచుటకు ప్రారంభించి యుంటిని అలాగుననే నన్ను తలయుంచికొనియుంటిని నేనే చివరిగా ఎరుపరుచుకొనిన శిష్యులను నేను ఎప్పుడు శ్రేష్ఠమైన వాడుగా యుండిన వాడు కాదు అయితే అది ఏదియు ప్రస్తుతము ముఖ్యము కాదు ఎందుకంటే యేసుని ఒక సమాధిలో పెట్టి మూత వేశారు అయితే ఆయన మూడు దినములు జీవముతో లేచి పరిస్థితిని తల కిందులు చేసియున్నారు .

మనం సిలువలో  కొట్టబడిన సమయాన్ని దృష్టించి వేగముగా ముందుకి వెళ్దాం. ఇక్కడ యేసు తన ప్రయాణపు ముగింపులో అతని ఆలోచన అయితే 22 వ కీర్తన యందు తనను గూర్చిన ప్రార్థననే ఆలోచించుకొనుచు యుండిరి చివరిలో అతను తన తండ్రితో నేరుగా మాట్లాడి నందున దీనిని ఒక ప్రార్థనగా చూస్తాం.

**ప్రభువైన యేసు చివరి మూడు ప్రార్థనలో మూడవ ప్రార్థన అనునది విరామం లేని పట్టుదల కలిగిన ప్రార్ధనగా ప్రారంభం అవుతుంది .**

మార్కు 15:33-34 "మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటను చీకటి కమ్మెను. మూడు గంటలకు యేసు ఎలోయీ, ఎలోయీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను; అ మాటలకు నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివని అర్థము. దగ్గర నిలిచినవారిలో కొందరు ఆ మాటలు విని అదిగో ఏలీయాను పిలుచు చున్నాడనిరి."

కీర్తనలు 22:1 "నా  దేవా నా దేవా, నీవు నన్నేల విడనాడితివి? నన్ను రక్షింపక నా ఆర్తధ్వని వినక నీవేల దూరముగానున్నావు?"

నా దేవా., నా దేవా - యదార్థ అర్థముగా "శక్తివంతుడా" అని అర్థమగును వేరే ఏ సమయంలోనూ యేసు దేవున్ని దేవా అని పిలిచినది లేదు బదులుగా ఎల్లప్పుడు తండ్రి అనియే పిలిచి ఉన్నాడు. ఇది వీలందరి కొరకును యేసు అనుభవించిన శ్రమల మార్గములలో చివరి గట్టముగా యున్నది. దేవుడైనవారు తన ముఖమును త్రిప్పినప్పుడు ఏర్పడే అంధకారమును అతడు కూడా అనుభవించవలసియున్నది.

ఇది అతనికి మరియు అతని తండ్రికి ఏర్పడిన విభజన కారణంగా వ్యాకూలతతో వేడుకొనుటయైయున్నింది ఆరోవ జాము కాలము నందు అనగా మిట్ట మధ్యాహనము 12 గంటలు అంధకారం ఆవరించినప్పుడు దేవుడు తన ముకమును త్రిప్పకొనేను అనే ముగింపుకి రావడం న్యాయమైనదిగా యుండును. ఆ యొక్క అంధకారం మూడు గంటల సేపు నిలిచియున్నింది.

కీర్తనలు 22:2 "నా దేవా, పగలు నేను మొఱ్ఱపెట్టుచున్నాను రాత్రివేళను నేను మౌనముగా నుండుట లేదు అయినను నీవు నా కుత్తరమియ్యకున్నావు.."

* యూదులు యొక్క 24 గంటల రోజు అనునది ఒక సూర్య అస్తమయం నుంచి తరువాత సూర్యాస్తమయం వరకు అగును.

* రోజు అనునది ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అగును.కావున ఉదయం 6గంటలు అనునది మొదటి జాము కాలం అగును.

* యేసు మూడవ జాము అనగా ఉదయం 9గంటలకు సిలువలో కొట్టబడ్డాడు.

* 6వ జాము కాలమునందు పగటి కాలం లో అందకారం ఏర్పడింది. అతను మరణించిన కాలం అయిన 9వ జాము కాలం అనగా మిట్టమధ్యాహ్నం 3గంటలు వరకు అది కొనసాగింది.

* మొత్తానికి 6గంటలకాలం అతను సిలువపై ఉండి యుండియున్నాడు.

అతను మొత్తం 6గంటల పాటు సిలువపై ఉన్నారనే వాస్తవం ద్వారా పై వాక్యం నెరవేరుతుంది పగలు మూడు గంటలును మరియు చీకటిలో 3గంటలు ఉన్నాయి.

అతను మూడు గంటల సమయమందు ఎందుకు చనిపోయాడు ? ఇది ఇంకనూ ఇతర ప్రవచనమును నెరవేరుస్తుంది. నిర్గమ.కా. 12 ప్రకారం పస్కా గొర్రెపిల్ల అనునది సంధ్య వేళ లేక మూడు గంటల సమయమందు చంపబడెను.

| పస్కా గొర్రె (చాయలు/ప్రతిరూపం ) | గొర్రె గా యేసు (నిజ రూపం ) |
|---|---|
| మూడు గంటల సమయమందు గొర్రె వధించబడెను.<br><br>మరియు స్వేచ్ఛతో కూడిన క్రొత్త దినమును తెచ్చెను. | పూర్తిబలి అర్పణగా యేసు మూడు గంటల సమయమందు చనిపోయెను.<br><br>మరియు అతని బలి అర్పణ స్వేచ్ఛతో కూడిన క్రొత్త దినాన్ని తెచ్చును. |

## తరువాత యేసు యొక్క ప్రార్థన సమాధానపు ప్రార్థనగా మారింది:

యోహాను 19:28 "అటుతరువాత సమస్తమును అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి, లేఖనము నెరవేరునట్లునేను దప్పిగొను చున్నాననెను."

మార్కు 15:35 "దగ్గర నిలిచినవారిలో కొందరు ఆ మాటలు విని అదిగో ఏలీయాను పిలుచు చున్నాడనిరి."

యోహాను 19:30 "యేసు ఆ చిరక పుచ్చుకొనిసమాప్తమైనదని

*చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను."*

**లూకా 23:46** *"అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి-- తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను."*

## యేసు మరణించేటప్పుడు కలిగిన అంధకారం ఎందువలన ఏర్పడింది?



* *ఇది ఒక సూర్య గ్రహంగా వుండడానికి సాద్యం లేదు. ఎందుకంటే అది ఒకఅమావాస్య నందు మాత్రమే సంభవిస్తుంది.అక్క డ చంద్రుడు ఒక చీలికగా మాత్రమే యుండును.పస్కా ఎప్పడు పౌర్ణమినందు ఆచరించబడుతుంది. సూర్య గ్రహణం కొంత సమయం మాత్రమే కొనసాగుతుంది. నిజానికి వేళ్ళకొలది సం//లలో జూలై 16,2168న అత్యంత అధికమైన సూర్యగ్రహణ కాలం సంభవించబోతుందని శాస్త్రజ్ఞులు ముందుగానే గ్రహించియున్నారు. ఇది 7 నిమిషాల 31.1 సెకను మాత్రమే అగును.*

* *పౌర్ణమి నందు మాత్రం సంభవించడం జరుగుతుంది. మరియు అనేక కాల సమయం కొనసాగించునదిగానూ వున్నప్పటికీ ఇది చంద్రగ్రహణంగా వుండనేరదు. అది రాత్రి యందు మాత్రమే సంభవిస్తుంది. మంచి పగటి కాల సమయమునందు ఎప్పడూ సంభవించదు. అది చంద్రుని ఎర్రగా చూపిస్తుంది.*

* *ఒకవేళ అది తుఫాను మేఘాలుగా వుండతగునా? మండే అగ్ని పర్వతపు విస్ఫోటనమై యుండతగునా? ప్రకృతికి అతీతమైన కార్యం ఒకటి అక్కడ జరిగియున్నది.*

*మనుష్యుని యొక్క చరిత్ర పలు చీకటి యుగాలను చూచింది. అయితేలోకంలో ఒకటే నిర్దోషియైన వ్యక్తి చంపబడిన సమయమనేది మిక్కిలి అందకారమయమైన సమయంగా వున్నింది.*

*యోహాను 9:5* "నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెను."

అతను మరణించుతున్నప్పుడు వెలుగు కూడా క్షీణిస్తూ రావడం పొందికగా వుంది. అతని మరణంతో అందకారం సరిగ్గా ముగింపునకు వచ్చింది.తరువాత మరలా వెలుగు వచ్చిందనుటకు ఒక నమ్మకమైన వార్తగా వున్నింది.*(రోమా 5:2,9-11)*

ఒకవేళ అందకారమనునది సిలువలో కొట్టబడుటకు దేవుడు చూచినందువలన తాను కల్గిన భాదను / నొప్పిని భయలు పరచునట్టి అతని బాధగా కూడా యుండవచ్చు.

*ఈ కీర్తనలు గ్రంథంలోని చివరి వాక్యం క్రింది విధంగా వుంది:*

*కీర్తనలు 22:31* "వారు వచ్చిఆయన దీని చేసెనని పుట్టబోవు ప్రజలకు తెలియజేతురు ఆయన నీతిని వారికి ప్రచురపరతురు."

*ఆధారం- చార్లెస్ స్పర్జన్. అతనే దీనిని చేసాడు లేక "సమాప్త మాయెను"రక్షణపు ఘణతైన కార్యము సమాప్తియాయెను.భూమిలో సమాధానము ఉన్నత స్థలములలో మహిమయు కలిగింది. "సమాప్తమాయెను" ఇది ప్రభువైన యేసుని చివరి మాటయు అదే విధంగా ఈ కీర్తనలలోని చివరి వాక్యానికి పొందికయైయున్నది.*

*కీర్తనలు 22వ* అధ్యాయం నందు మొదటి మరియు చివరి వాక్యభాగమునందు యేసు నోటి ద్వారా పలికాడు.

సర్వశక్తిమంతుడైన దేవుని చేతులలో కార్యమును సంపూర్ణముగా అప్పగించుట కంటే మహాగొప్ప సంతోషం వేరొకటి యుండదు. సహోదరులారా!

*ఆకాశంలో చీకటి కమ్మింది, భూమి అదిరెను, అడ్డుతెర రెండుగా చినిగెను.అతన్ని శబ్దమైతే మౌనంగానే యున్నింది. దానిని వినదగనంతగా వున్నింది అతన్ని శ్వాస నిలిచిపోయినందువలన అతని స్వరం ప్రస్తుతం లేనిదాయెను.ఇంకనూ ఆది మొదలుకొని మొట్టమొదటిసారిగా సర్వశక్తిమంతున్ని సకల సృష్టియంతయు తమ స్వరమునందు నిశ్శబ్దమును వహించెను. అతన్ని సన్నిదిలో వట్టి నిశ్శబ్దం మాత్రమే నెలకొన్నది. ప్రపంచపు సరిహద్దులంతయు ఇలాంటి ఒక మౌనమును పాటించెను.ఇలాంటి నిశ్శబ్దం ముందెన్నడునూ ఎప్పుడునూ కలిగియుండలేదు! ఇది అవసరమైనదిగా యున్నప్పటికీ ఒక సమయానికి మాత్రమే, ఎందుకనగా సర్వశక్తిమంతుడు ఇంకనూ కార్యచరణను సమాప్తి చేయలేదే!*

*-రిక్ గారి 'హిస్ వాయ్స్' అనే ఇంకొక వర్తమానము నుండి సేకరించబడింది.*

### నిరంతరాయపు మరియు సమాదానపు ప్రార్థన:

*సిలువలో యేసు ఆరోపించిన ప్రార్థనను మాదిరికరంగా ఎప్పడూ జ్ఞాపకముంచుకొందుము.మానవాళి యొక్క పాపపు పూర్తి మోతాదును భరించుటకైన బలము కొరకు అరోపించబడిన అతని ప్రార్థన అనునది త్యాగం యొక్క అల్లకల్లోలపు దారి చివరిలో శాంతి సందేశములు ప్రకటన చేసిన 22వ కీర్తన ముగింపునకు దారి తీసింది.*

*Less is more, Lwc – James-verse, the skit guys నుండి సేకరించబడింది.*

- *సమాప్తమాయెను అని మేము తలంచాము.ఇవి అంతయు చేయబడెనని మేము తలంచితిమి.అయితే దీనికి మారుగా అతను తన మరణాన్ని పనంగా పెట్టి చేసియున్నాడు,అతను చేసేశాడు.నేను నన్ను గమనించినప్పుడు నేను ఒక మోసపోయినవాడని చూస్తాను. నేను చిన్నవాడిని,లోపం గల వాడిని అని చూస్తున్నాను. నన్ను అందరూ మరచిపోవుదురని గ్రహిమ్చుచున్నాను.అయితే తరువాత అతను దానిని చేసివేశాడని జ్ఞాపకమునకు వచ్చెను. అతను మరణమును జయించెను నా కొరకు చేసియుండెను సిలువ కారణంగా క్రీస్తు కారణంగా నేను విమోచించబడియున్నాను.మరోసారి కూడా జన్మించియున్నాను.అతను నన్ను నా పాపము నుండి విడిపించియున్నాడు.ఇంకను నాలో అతని అధికంగా కలిగియుండడానికి అగును అంటే నాలో నన్ను కొదువగా వుంచుకొనుటకు నేను పెద్దగా ఎంచను. అతను హెచ్చించబడాలి,నేను తగ్గించబడాలి.*

*యేసుని ప్రార్థనలు మరియు యదార్థతలుచివరి ముగింపులో అందరికీ ఒక నూతన ప్రారంభంగా వున్నింది.!!*

## *సమాధి యొద్ద నుండిన స్త్రీలు:*

*మార్కు 16:2-6* *"వారు ఆదివారమున పెందలకడ (లేచి, బయలుదేరి) సూర్యోదయమైనప్పుడు సమాధియొద్దకు వచ్చుచుండగా, సమాధి ద్వారమునుండి మనకొరకు ఆ రాయి యెవడు పొర్లించునని ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి. వారు వచ్చి కన్నులెత్తిచూడగా, రాయి*

పొర్లింపబడి యుండుట చూచిరి. ఆ రాయి యెంతో పెద్దది. అప్పుడు వారు సమాధిలో ప్రవేశించి, తెల్లని నిలువుటంగీ ధరించు కొనియున్న యొక పడుచువాడు కుడివైపున కూర్చుండుట చూచి మిగుల కలవరపడిరి. అందు కతడుకలవర పడకుడి సిలువ వేయబడిన నజరేయుడగు యేసును మీరు వెదకుచున్నారు; ఆయన లేచియున్నాడు, ఇక్కడ లేడు; వారు ఆయనను ఉంచిన స్థలము చూడుడి."



**లూకా 24:5-8** "వారు భయపడి ముఖములను నేల మోపి యుండగా వీరుసజీవుడైన వానిని మీ రెందుకు మృతులలో వెదకుచున్నారు? ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు; ఆయన ఇంక గలిలయలో ఉండి నప్పుడు మనుష్యకుమారుడు పాపిష్ఠులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవ దినమందు లేవవలసియున్నదని ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడని వారితో అప్పుడు వారాయన మాటలు జ్ఞాపకము చేసికొని"

*దేవుని యొక్క చిత్తమునకు మరియు అతన్ని మార్గమునకు యదార్థముగా యుండినందువలన పునరుత్థానము సంభవించెను. అతన్ని ప్రార్థనే ఇప్పటి వరకు అతన్ని తీసుకొని వచ్చియుండెను. అతను అవసరమైన ఎంపికలను సరిగ్గా ఎన్నుకొని యుండెను. అతను ఇప్పుడు కూడా జీవించుచున్నందువలన మనము కూడా జీవించగలము. ప్రియులారా!*

*యేసు దేని కొరకు ప్రార్థించెను, దేని కొరకు ప్రార్థించలేదు అని గమనించగా ఆశ్చర్యంగా వుంది. తనను తప్పింపజేసుకొనుటకు అతనికి అవకాశమున్నది. దానిని అతను ఉపయోగించియుండవచ్చు. అయితే విమోచన క్రయదనం కొరకు ఉపయోగించకూడదని యున్నింది. ఆ విధంగానే అతడు దానిని ఉపయోగించనూ లేదు. దాని కొరకు మేము వినయముతో స్థుతులు చెల్లిస్తున్నాము.*

*మనం అందరం చిన్నగా వచ్చాము. అయితే అతని ప్రామాణికత మరలా లేచి సరియైన దాని కొరకును మరియు నిజమైన దానికొరకును నిలబడటానికి మనకు కృప అనుగ్రహించుచున్నది.*

## మరింత సమాచారం

*అడ్డంకులను అధిగమించి బలాన్ని పొందే వ్యక్తికి మాత్రమే ప్రతికూలత అన్నింటిలో అధిగమించగల బలం ఉంటుంది.*

*- Albart schweitzer.*

**(మూలం = *Wikipedia /* వికిపిడియా)**

*విటోల్డ్ పిలెక్కి (13 మే 1901-25మే 1948). రహస్య పేర్లు: రోమన్,జెజియర్స్కి,థోమాస్,సెరాఫినస్కీ,డ్రూ,విటోల్డ్ గారు పొలిస్ గుర్రపు దళపు అధికారిగా, ఇంటలిజెన్స్ ఏజెంట్ గా మరియు అతను ప్రతిఘటన నాయకుడుగా వ్యవహరించాడు. అతను పొలిస్ సోవియట్*

యుద్ధం,రెండవ పోలీస్ రిపబ్లిక్ మరియు రెండవ ప్రపంచ యుద్ధం అను వాటిలో పోలెండ్ సైనికులలో కెప్టన్ గా బాధ్యత వహించియున్నారు.అతను జర్మనీచే ఆక్రమించబడిన పోలెండ్ లోని ప్రతిఘటన సమూహంలో,సీక్రెట్ పోలీస్ ఆర్మీలో అనగా తాజ్ నీ ఆర్మియా పోల్స్ కాలో సహనిర్వాహకులుగా వున్నారు. అటుతరువాత అన్ డర్ గ్రౌన్డ్ హోమ్ ఆర్మీ యొక్క Armia Krajowa యుద్ధపు సభ్యుడుగా యున్నాడు. Auschwitz నిర్బంద శిబిరం మరియు Holocaust పై మొదటి సమగ్ర మిత్రరాజ్యాల ఇంటెలిజెన్స్ నివేదికను రూపొందించాడు.అతను విటోల్డ్ యొక్క రచయిత.అతను Roman Catholic నకు చెందినవాడు.

రెండవ ప్రపంచపు యుద్ధ సమయం నందు ఇంటెలిజెన్స్ సమాచారమును సేకరించి తరువాత తప్పింపజేయుటకు Auschwitz నిర్బంద సిబిరంలో వున్న ఒక పోలీస్ ప్రతిఘటన ఆపరేషన్ కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చెను. శిబిరంలో వున్నప్పుడు అతడు ఒక ప్రతిఘటన సమూహము ఏర్పాటు చేసి నాజీ జర్మనీ యొక్క Auschwitz దురాగతాల గురించి పశ్చిమ మిత్రదేశాలకు 1941వ సం//లలోనే తెలియపరచాడు. దరిదాపు రెండున్న సంవత్సరం చెరశాల జీవితం తరువాత 1943లో శిబిరం నుంచి తప్పించుకున్నాడు. అతను ఆగష్టు-అక్టోబరు 1944లో వార్సా తిరుగుబాటులో పోరాటయోదుడిగా పాల్గొన్నాడు. పోలాండ్ ను కమ్యూనిష్టు చేపట్టిన తరువాత దేశం నుండి బహిష్కరణ చేయబడి లండన్ ను ఆశ్రయంగా చేసుకొనిన పోలెండ్ ప్రభుత్వానికి నమ్మకబట్టుగా వున్నాడు. అతను 1947లో స్టాలినిస్ట్ రహస్య పోలీసులు అనగా Urzad Bezpieczenstwa వారిచే "విదేశీ సామ్రాజ్య వాదం" కోసం పనిచేశాడని అరోపనపై గూడాచార్యం కొరకు బందించబడ్డాడు. ఇది బ్రిటిష్ ఇంటెలిజెన్స్ కు సబ్బోక్తిగా వుంది. రహస్య పోలీసులచే ఖైదు చేయబడ్డాడు.1948న ఒక దృష్యమైన విచారణకు తరువాత అతను ఉరితీయబడ్డాడు. పోలెండ్ లో గల కమ్యూనిస్ట్

*పరిపాలకులచే 1989 వరకు అతన్ని దోపిడీ కార్యాలు మరియు విధి గురించిన సంగతులు బయటకు రాకుండా అణచివేయబడియుండెను.*

*పిలెక్కి తన ప్రయత్నం కారణంగా ఘనమైన "గొప్ప యుద్ధ కాల వీరులలో ఒకరిగా" పరిగణించ బడ్డాడు. పోలెండ్ చీఫ్ రబ్బీ మైకేల్ షుడ్ రిచ్ గారు Auschwitz వాలంటీర్ లో క్రింది విధంగా వ్రాస్తాడు: "ధైర్య సాహసాలకు అతీతమైన వాడు. దేవుడు మనుష్యుని సృష్టించినప్పుడు వారంతా కెప్టెన్ పిలెక్కి వలె ఆశీర్వాదకరమైన స్మరించుకోదగినట్టివారిగా వుండాలి" అని దేవుడు ఆలోచించియుండవచ్చు. బ్రిటిష్ చరిత్రకారుడు Norman Davis ఈ విధంగా వ్రాస్తాడు. "గుర్తించబడుటకు, ఆరాధించబడుటకు అర్హత గల ఒక స్నేహపూర్వకమైన వీరుడు వున్నాడంటే అది కొన్ని సహచరులను కల్గిన ఇతనే అగును". 27 జనవరి 2013 న సంయుక్త రాష్ట్రాలు(U S )లోని హోలోకాస్ట్ మెమోరియల్ మ్యూజియంలో జరిగిన అంతర్జాతీయ హోలోకాస్ట్ జ్ఞాపకార్థ కార్యక్రమపు దినమున పోలిష్ రాయబారియైన Ryszard Schnepf అనువారు పిలెక్కిను "పోలెండ్ వీరులలో ఒక మాణిక్యమని" మరియు "పోలెండ్ దేశ భక్తి కొరకైన మిగుల ఉన్నత మాదిరికరం" అని వివరించారు.*

## యేసుని బలియైన పెద్ద చిత్రమును మనం జ్ఞాపకము చేసుకొందుము:

*కొలొస్సీ 1: 18-20 "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను. ఆయన యందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు,ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని*

ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను."

ఇందులోని అంశములను గమనించండి: మనం యేసును అతన్ని ద్వారా పిలువబడిన సంఘమును వుంటాం.తరువాత దేవుడు యేసు మరియు అతని బలి ద్వారా సకలమును ఐక్యపరచి సమాదానమును కలుగజేయును.ఇది సంఘం కంటే అధికమైన ఒకటిగాయుండును అనగా విమోచన ఎక్కువ విస్తారంగా వుండును.

అ.పో 3: 20 & 21 "మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తలనోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియై యుండుట ఆవశ్యకము."

దేవుడు, యేసు ద్వారా అందరినీ తనతో ఐక్యపరచుకొనుటకు మాత్రమే కాకుండా సకలమును పునరుద్ధరించుకొనుచూ వస్తున్నాడు.ఒక దానిని పునరుద్ధరిస్తే అది మరలా పూర్వస్థితికి మరలును. ఈ పునరుద్ధరణ గురించి ప్రవక్తలు పలికియున్నారని అపో.పేతురు చెప్పుచున్నాడు. వారు ఏమి ప్రవచించియుండిరి ?

## కొన్నింటిని మాత్రం మనం చూద్దాం:

యెషయా 51:3 "యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి దాని అరణ్యస్థలములను ఏదెనువలె చేయుచున్నాడు దాని యెడారి భూములు యెహోవా తోటవలె నగునట్లు చేయుచున్నాడు ఆనంద సంతోషములును కృతజ్ఞతాస్తుతియు సంగీతగానమును దానిలో వినబడును"

యేదేను యొక్క పరిపూర్ణత కోల్పోబడింది. అయితే భవిష్యత్తులో పాడైన స్థలములు ఎలా వుండబోతుంది పునరుద్ధరణ అనునది తిరిగి ఇవ్వడాన్ని తీసుకొస్తుంది. అను వాటిని గూర్చి యెషయా ప్రవక్త పలుకుచున్నాడు.

మీకా 4:1-2 "అంత్యదినములలో యెహోవా మందిర పర్వతము పర్వతముల శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడగా ప్రవాహము వచ్చినట్లు జనులు దానిలోనికి వత్తురు. 2 కాబట్టి ఆ కాలమున అన్యజనులనేకులు వచ్చి సీయోనులోనుండి ధర్మశాస్త్రమును, యెరూషలేములో నుండి యెహోవా వాక్కును బయలు వెళ్లును; యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి, ఆయన తనమార్గముల విషయమై మనకు బోధించును, మనము ఆయన త్రోవలలో నడుచుకొందము అని చెప్పకొందురు."

ఇది భూలోకపు భవిష్యత్తును గూర్చినటువంటి ప్రత్యేకమైన లక్షణములు అగును.తరువాత దేవుని మాత్రమే వెతికే అనేక దేశాలు వుండబోతుంది.వారు ఇశ్రాయేలీయులను మాదిరిగా తీసుకొని దేవుని మార్గాలలో నడుచుదురు.

మీకా 4:3-5 "ఆయన మధ్యవర్తియై అనేక జనములకు న్యాయము తీర్చును, దూరమున నివసించు బలము గల అన్యజనులకు తీర్పు తీర్చును. వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగకొట్టుదురు, జనము మీదికి జనము ఖడ్గము ఎత్తక యుండును, యుద్ధముచేయ నేర్చుకొనుట జనులు ఇక మానివేతురు. ఎవరి భయములేకుండ ప్రతివాడును తన ద్రాక్షచెట్టుక్రిందను తన అంజూరపు చెట్టుక్రిందను కూర్చుండును; సైన్యములకధిపతియగు యెహోవా మాట యిచ్చియున్నాడు. సకల జనములు తమ తమ దేవతల నామము స్మరించుచు నడుచుకొందురు, మనమైతే మన దేవుడైన యెహోవా నామము నెల్లప్పుడును స్మరించుకొందుము."

దేవుడు సమాదానపు మార్గాలను ప్రపంచానికి బోధిస్తాడు. "తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చు కత్తులుగాను సాగకొట్టుదురు...ఇక యుద్ధము చేయరు..." దీనికి మారుగా వారంతయు సమాదానముగా జీవింతురు.ప్రతియొక్కరు దేవుని ఆధీనంలో జీవించునప్పుడు తమకును ఇతరులందరికి ఇవ్వగల శక్తివంతులుగా వుండెదరు.

ఇప్పుడు యేసునకు నమ్మకమైన వారుగా యుండువారు పరలోకంలో ఒక వారసత్వమును పొందుకొనెదరు. తక్కినవారందరు న్యాయతీర్పు దినమున యేసునకు యదార్థవంతులుగా వున్నారని నిరూపించుట ద్వారా భూలోకంలో ఒక వారసత్వమును పొందుకొనెదరు.

*దేవుని యొక్క చెప్పజాలనంత బహుమానముల కొరకు అతనికి స్తోత్రములు.*

*క్రింది విధంగా ప.గ్రం. వాక్యం చెప్పటలో ఎటువంటి ఆశ్చర్యం లేదు:*

*పిలిప్పీ 2:8-11* "మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామ మునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను."

---- ఆమెన్ -----

BIBLE STUDENTS
Food for New Creature